## సిఎం సహాయనిధికి రూ.కోటి చెక్కు అందజేత



సీఎంకు చెక్కును అందిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, అక్టోబరు 4 :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ సహాయ నిధి కోసం ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు కోటి రూపాయలపై పైగా చెక్కును అంద జేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలుసుకున్న షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర కాశీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి. సీనయ్య, అనిరుధ్ గుప్తా, ఎస్ఎన్ రెడ్డి, సచ్చిదానంద రెడ్డి, బి.సుధాకర్ రావు, డివిఎన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, యు. సురేందర్, వి. భాస్కర్ రెడ్డి, వి. సత్య మూర్తి తదితరులు ముఖ్యమంత్రిని కలిసి చెక్కును అందజేశారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కాగ్న నదికి వరద ఉధృతి.. నిలిచిపోయిన రాకపోకలు

**ధారూర్,అక్టోబరు 4, ప్రభాతవార్త** మండల పరిధిలోని దోర్నాల ధారూర్ స్టేషన్ గ్రామాల మధ్య అసంపూర్తి వంతెన వద్ద తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి కాగ్న నది ప్రవహించడంతో మట్టి కొట్టుకుపోయింది. వర్షాలు పడిన ప్రతిసారి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# మూడుచింతపల్లిలో కలెక్టర్

## పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికగుప్త
## తహసీల్దార్ కార్యాలయం, ఆరోగ్యకేంద్రంల తనిఖీ
## పోతారంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే పరిశీలన



తహసీల్దార్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికగుప్తా, తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబరు 4, ప్రభాతవార్త**
మూడుచింతపల్లి మండలంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పర్యటించారు. శుక్రవారం మూడుచింతపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంను కలెక్టర్ గౌతమ్ సందర్శించి రికార్డులను తనిఖీలు చేశారు. రికార్డులను సరైన విధంగ భద్రపరిచేలా స్ట్రాంగ్‌రూమ్‌లను ఆధునీక రణ పద్దతుల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. నూతన భవనాన్ని నిర్మించి నిర్మాణ పనులను ఒక ఉదాహరణగా ఉండేలా చూడాలని కలెక్టర్ తహసీల్దార్‌కు సూచించారు. కేంద్రంలో నిర్మిస్తున్న మండల తహసీల్దార్ భవన కార్యాలయ నిర్మాణ పనులను కలెక్టర్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తాతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ అద్దె భవనం లో ఉంటున్న తహసీల్దార్ కార్యాలయానికి స్వంత భవ న నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ, కార్యాలయ భవన నిర్మాణంలో అన్ని వసతులు, సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. రికార్డుల స్ట్రాంగ్ రూమ్‌లతో పాటు కంప్యూటర్ రూమ్‌లు, సిబ్బందికి,కార్యాలయంకు వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగ ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఎన్ని రోజులు భవన నిర్మాణ పనులు పూర్తి కానున్నట్లు, ఇప్పటి వరకు ఎంత ఖర్చు చేశారని, ఇంకా ఎంత ఖర్చు అవుతుందని కలెక్టర్ తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

మూడుచింతలపల్లిలోని ప్రాథమిక ఆ రోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేశారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలాన్ని సందర్శించిన కలెక్టర్ స్థానికంగ ఉన్న కామి డి వీరారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి కలెక్టర్ తనిఖీలు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా కలెక్టర్ వెంట పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని అన్ని విభాగాలను సందర్శించి పరిశీలించారు. ఆరోగ్యకేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉన్నట్లు, బాగున్నట్లు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికగుప్తాతో పాటు డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి, స్థానిక మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోతారం గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండ పకడ్బంధీగ వివరాలను నమోదు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని పోతారం గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేలో నమోదైన వివరాలు నివేధికలను జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళలను యజమానులుగ నమోదు చేయాలన్నారు. ఈ పర్యటనలో ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, డిపిఓ వెంకయ్య, తహసిల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు స్వాగతం పలికిన నేతలు

## మంత్రి, పిసిసి చీఫ్‌లకు ఘన స్వాగతం

**మేడ్చల్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** నిజామాబాద్‌కు వెళుతున్న టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మేడ్చల్‌లో అధికార పార్టీ నాయకులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. వీరితో పాటు ఎమ్మెల్యేలను, ముఖ్య నాయకులను మేడ్చల్ మండలంలోని కండ్లకోయ ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద ముందుగా వారికి స్వాగతం పలికి మేడ్చల్ పట్టణం వరకు ర్యాలీతో వచ్చారు. అనంతరం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వారిని పలువురు నేతలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు చాపరాజు, దేవ, శివకుమార్, నా యకులు సురేందర్ ముదిరాజ్, రవి ముదిరాజ్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్ గౌడ్, నర్సింహరెడ్డి, మదూకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు స్వాగతం పలికిన నేతలు



దుర్గామాతకు పూజలు చేస్తున్న గ్రామస్థులు

## ఘనంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

**షాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు షాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారి మండపాలు విద్యుత్‌కాంతులతో అలంకరించారు. రెండవరోజు శ్రీగాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం, అన్నదానం చేశారు.

# డిజిటల్ కార్డుతో ప్రజలకు ఎంతో ఉపయోగం

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**శంషాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నూతనంగా అందజేయనున్న డిజిటల్ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తెలిపారు. శంషాబాద్ మండలం పెద్దతూప్రా తండాలో జరుగుతున్న డిజిటల్ కార్డు సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డిజిటల్ సర్వేలో గ్రామస్తులందరూ తమ కుటుంబ సభ్యుల వివరాలు సిబ్బందికి అందించాలని సూచించారు. ప్రభుత్వం అందించే డిజిటల్ కార్డుద్వారా భవిష్యత్తులో కుటుంబ సభ్యులకు అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక సులువు అవుతుందని అన్నారు. ఫైలట్ ప్రాజెక్టు కింద ఈ తండా ఎంపిక చేశారని దీంట్లో సాధ్యాఅసాధ్యాలను పరిశీలించి రాష్ట్రమంతా ఈ డిజిటల్ కార్డులను ప్రవేశపెట్టనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఉషాకిరణ్‌రెడ్డి మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ మండల సీనియర్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి నీరటి రాజు ముదిరాజ్ మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ శ్రవణ్‌గౌడ్ స్థానిక మాజీ సర్పంచులు అస్లీ రాములు నాయక్ బిక్యనాయక్ మాధవి యాదగిరి ఎంపిటిసి ఇందరా గుడాల కృష్ణగౌడ్ సరిత రవీందర్ నాయక్ చందనవెల్లి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ సాత్విక్ నాయక్ మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్ కోటేష్ గౌడ్ చిలుక మరిమహేందర్ ముదిరాజ్ శ్రీనివాస్‌రెడ్డి ఆనంద్ ముదిరాజ్ అనగానే శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.



తూప్రా తండాలో సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

## పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

**కొత్తూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** కష్టపడ్డ వారికే పదవులు వస్తాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ మండలం సిద్దాపూర్ గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బీజేపీ కొత్తూర్ మండల అధ్యక్షులు మంగలి రమేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు సభ్యత్వ ప్రముఖ్ బావండ్ల మాణిక్యం, సహ ప్రముఖ్ అత్తాపురం మహేందర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డి మాట్లాడుతూ....మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఇచ్చిన సూచనల మేరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వాన్ని 50,000మందికి చేరేలా ప్రోత్సాహించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తాజాగా జరిగిన సమీక్షా సమావేశంలలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర సభ్యత్వ ఇంచార్జీ అబయ్‌పటేల్ కీలక మార్గదర్శకాలను ప్రకటించారు. రాష్ట్ర నాయకులు 1000మంది సభ్యత్వాన్ని, జిల్లా నాయకులు 500, మండల నాయకులు 250, శక్తి కేంద్ర ఇంచార్జీలు 150, పోలింగ్ బూత్ అధ్యక్షులు కనీస 100మంది సభ్యత్వాన్ని చేయాలని సూచించారు. ఈసూచనలను అనుసరించడం ద్వారా షాద్‌నగర్ నియోజకవర్గంలో లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు హరికృష్ణచారి, నరసింహర, అంబటి శ్రీశైలం, కుమార్, కృష్ణ, శివ, శ్రీధర్, మహేందర్ తదితరులు ఉన్నారు.



టార్చ్ రిలే ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్,ఇతర అధికారులు

## క్రీడలను ప్రోత్సహించడానికే సిఎం కప్
### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి సిఎం కప్ -2024 నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శుక్రవారం క్రీడలను ప్రోత్సహించడానికి సీఎం కప్ -2024 నిర్వహించే సందర్భంగా జిల్లాలో క్రీడాకారులు,యువతకు అవగాహన క్రీడల పట్ల ఆసక్తిని పెంచుటకు కలెక్టరేట్ కార్యాలయం నుండి టార్చ్ రిలే ర్యాలీ ప్రోగ్రాంను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.... సిఎం గురువారం ప్రారంభించారని ఈ ర్యాలీ వికారాబాద్ జిలాలకు చేరుకున్నందున టార్చ్ రిలే ర్యాలీ కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ ర్యాలీ జిల్లా నుండి ఎన్టీఆర్ ఎక్స్ రోడ్డు-ఆలంపల్లి-కొత్తగాడి -గేట్ వనంపల్లి ఎక్స్ రోడ్డు -వెల్చాల్-మోరంగ పల్లి -మోమిన్‌పేట్-మేక వనంపల్లి-నుండి జిల్లాలో విజయవంతంగా ర్యాలి ముగించుకొని సంగారెడ్డి జిల్లా బయలు దేరుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ హనుమంతు రావు,స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ తెలంగాణ నుండి మధుసూదన్ ,వెంకటేశ్వర్ రావు,పిడిలు ,పీఈటీలు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులపై తిరుగుబాటు




**షాద్‌నగర్, ప్రభాతవార్త, అక్టోబరు 4:** షాద్‌నగర్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను ప్రజలు అసహ్యించుకుం టున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా తలుపు తడితే చాలు మద్యం ఏరులై పారుతుండడంతో పచ్చని పల్లెసీమలు మద్యం కాటుకు బలవుతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియో జకవర్గంలో అనేక గ్రామాల్లో బెల్టు షాపుల జోరు కొనసాగుతుంది. అయితే ఈ బాధ పట్టలేక ప్రజలు మద్యంపై పోరుబాట పడుతున్నారు. గ్రామాల్లో స్వచ్ఛందంగా బెల్టు షాపులపై ఉద్యమాలు చేస్తున్నారు. పల్లె సీమలు నాశనం అవుతున్నాయని స్వయంగా యువత నిరాహార దీక్షలకు కూర్చుంటుంది. ఈ నేపథ్యంలో ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామంలో చంద్రశేఖర్ గౌడ్ అనే ఓ యువకుడు గ్రామంలో బెల్టు షాపులకు ఎత్తివేయాలని ఉద్యమం చేస్తున్నాడు. తన ఉద్యమానికి గ్రామస్థులు ఎందరో మద్దతు ఇస్తుండగా మరికొందరు వ్యతిరేఖిస్తున్నారు. చంద్రశేఖర్ దీక్షా శిబిరం చేపడితే గ్రామంలోని పెద్దలు కొందరు శిబిరాన్ని తొలగించాలని అతనిపై ఒత్తిడి తెస్తూ భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో మరికొందరు గ్రామస్థులు చంద్రశేఖర్‌కు మద్దతు పలుకుతున్నారు. ఈ కోవలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి చంద్రశేఖర్‌కు సంఘీభావం తెలిపారు. ఇక గ్రామంలో యువత ఒక అడుగు ముందుకేసి మద్యపాన నిషేధం గ్రామంలో చేపట్టాలని ఫ్లెక్సీ, బ్యానర్లను గ్రామంలో కట్టారు. బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మితే అమ్మిన వ్యక్తికి యాభై వేల జరిమానాతో పాటు ఊరిలో చెప్పుల దండ మెడలో వేసి డప్పులతో ఊరేగిస్తామని బ్యానర్ కట్టారు. కొన్నవారికి ఇరవై ఐదు వేల జరిమానా, పట్టించిన వారికి పదివేల పారితోషకం ఇవ్వబడును అంటూ సంచలన ఫ్లెక్సీలు వెలిశాయి. ప్రస్తుతం గ్రామంలో బెల్టు షాపుల వ్యాపారస్థులకు, వారికి మద్దతు పలికే పెద్దలు ఓ వర్గం అయితే మద్యం అమ్మొద్దు అని పోరాటం చేస్తున్న వారు మరికొందరు అయ్యారు. ఈ రెండు వర్గాలతో గ్రామంలో పరిస్థితి నివురుగప్పిన నిప్పులా మారుతోంది. చంద్రశేఖర్ ఉద్యమాన్ని నీరుగార్చే విధంగా కొందరు ప్రయత్నిస్తుంటే యువత మాత్రం బెల్టు షాపులను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు. కిషన్‌నగర్ గ్రామంలో ఏం జరగబోతుందో ఈ దసరా వరకు తేలబోతుంది.

### షాద్‌నగర్ లో మద్యంపై పోరు
### పెరుగుతున్న యువత..
### మహిళల మద్దతు

ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో కూడా గ్రామ యువత మేల్కొంది. వెలిజర్లలో బెల్టు షాపులను ఎత్తివేయాలని గ్రామ కార్యదర్శి యాదయ్య, తదితర అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఎట్టి పరిస్థితుల్లో మందు విక్రయాలు జరపకూడదని యువత హెచ్చరికలు జారీ చేస్తుంది. దసరా పండగకు ముందు గ్రామాల్లో మద్య నిషేధంపై పోరాటాలకు ప్రజలకు, యువత సిద్ధమవుతుండడంతో నియోజకవర్గంలో కొత్త పరిస్థితి నెలకొంది.



వెలిజర్లలో బెల్టుషాపుల నిషేధంపై వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు



## షాబాద్‌లో మహిళల బతుకమ్మ ఆటపాట

**షాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను షాబాద్ మండల కేంద్రంలో రామా లయంలో మహిళలు బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా శుక్రవారం జరుపుకున్నారు. మహిళలు రంగురంగు పువ్వులతో తీరొక్క బతుకమ్మలను పెర్చుకుని పాటలు పాడుకుంటూ ఆటలు ఆడారు. మహిళలు తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారం అలవర్చుకోవాలి

**చౌడపూర్ అక్టోబరు 4, ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని కొత్తపల్లిలో ఆరోగ్య పారిశుధ్య ,పౌష్టికాహార కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి,పారిశుధ్యం,పౌష్టికాహారంపై కొత్తపల్లి హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్ విజయ సూచనలు అందించి,బాల్య వయసు నుంచి పౌష్టిక ఆహారం అందించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రఘు మాట్లాడుతూ దోమల నివారణ కు చర్యలు చేపట్టాలని పరిసరాల పరిశుభ్రంపై ప్రజలు దృష్టి సారించాలని సూచించారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక దైవచింతన అలవర్చుకోవాలి

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి

**కడ్తాల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో రెండవ రోజున అమ్మవారు గాయత్రిదేవి రూపంలో దర్శనమిచ్చారు. గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి స్థానిక నేతలతో కలిసి దర్శించుకున్నారు. మండప ప్రాంగణంలో అమ్మ వారికి చీరను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక దైవచింతన అలవాటు చేసుకోవాలని, దైవభక్తి కలిగి ఉండాలని, పెద్దలను గౌరవించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను భారీ డిజెలకు తావివ్వకుండా భజన కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములునాయక్, మాజీ వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, మూడ అశోక్, శేఖర్, సాయిప్రభు నిర్వాహకులు మహెందర్‌రెడ్డి, మహేష్‌గౌడ్, అశోక్‌రెడ్డి, సన్ని, విజయ్, తరుణ్ పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి

## డిజిటల్ కార్డు సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి
### సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్



కొడంగల్‌లో డిజిటల్ సర్వే పనులను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

**కొడంగల్,అక్టోబరు 4ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న డిజిటల్ కార్డుల సర్వేను వేగంతంగా పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు.శుక్రవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో కొనసాగుతున్న డిజిటల్ కార్డుల సర్వే పనులను సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,తహశీల్దార్ విజయ్‌కుమార్,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్‌లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మున్సిపల్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన వార్డులో ప్రతి ఇంటి కుటుంబ సభ్యుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించేలా సర్వే చేయాలన్నారు.8వ వార్డులో మొత్తం 240 కుటుంబాలు ఉండగా అందులో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డును అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.డిజిటల్ కార్డు సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,బీఎల్ఓ ఆనందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ దేవి రూపంలో అమ్మవారి దర్శనం

**మేడ్చల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ గడిమైసమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు ఉదయం నుండే ఆలయానికి విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు. కాగా అమ్మవారు శుక్రవారం లక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.


నందిగామలో దుర్గ మాత పూజలో నాయకులు

## గాంధీ సెంటర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు

**నందిగామ, అక్టోబరు 4, ప్రభాతవార్త** నందిగామ మండలకేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్లో దేవి నవరాత్రి ఉత్సవాలు శివాజీ యూత్ ఆధ్వ ర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు శుక్రవారం గాయత్రి దేవి అలంకరణలో అమ్మ వారు దర్శనమిచ్చారు. ఈ పూజల్లో మాజీ ఎంపిటిసి జిల్లెల్ల దామోదర్‌రెడ్డి మా జీ ఉపసర్పంచ్ జిల్లెల్ల జనార్దన్‌రెడ్డి అడ్వకేట్ విక్రమ్ శర్మ డైరెక్టర్ కుందారం వెంకట్‌రెడ్డి శివాజీ యూత్ ఉప్పు చంద్రశేఖర్‌రెడ్డి సంతోష్ కుమార్ ఎర్ర రవి కుమార్‌గౌడ్ చించేటి శివగౌడ్ అడ్వకేట్ కుమార్‌రెడ్డి సురేందర్‌రెడ్డి శివగళ్ల సతీష్ యువసత లక్ష్మణ్‌కు మార్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో అందరికీ ఆయురారోగ్యాలు లష్టైశ్వర్యాలు సిరిసంపదలు సుఖసం తోషాలు కలగాలని వారు మొక్కుకున్నారు.

## పండుగకు ఊరెళ్తున్నారా..జాగ్రత్తలు పాటించండి

### నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ సూచన

**నందిగామ, అక్టోబరు 4, ప్రభాతవార్త** దసరా పండుగకు తమతమ ఊర్లకు వెళ్లేవారా తగు జాగ్రత్తలు పాటించాలని నందిగామ సర్కిల్ ఇన్స్పె క్టర్ ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన మిడియాతో మాట్లాడుతూ పండుగ వేల ఊరికి వెళ్తే తప్పకుండా జాగ్రత్తలు పాటించలని సూచిం చారు. ఇంట్లో ఉన్న డబ్బులు ఆభరణాల పట్ల జాగ్రత్త వహించడం మం చిదన్నారు. సాధారణ రోజుల కంటే పండుగ సమయంలో దొంగతనాలు అధికంగా జరుగుతాయని తెలిపారు. ఇంటి తాళాలు వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే నమ్మకమైన ఇరుగుపొరుగు వారికి చెప్పి వెళ్లాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా తెలియని కొత్త వారు సంచరిస్తే అలాంటి వారిపై అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనుమానం వచ్చినట్లయితే 100 డయల్ చేయాలని సూచించారు. ఊర్లకు వెళ్లాల్సి వస్తే విలువైన వస్తువులు డబ్బులు బ్యాంకు లాకర్లలో భద్రపర చుకోవాలని లేదా ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని తెలిపారు. మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేసే క్రమంలో మెడలో ఉన్న ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండటం మంచిదన్నారు.

## ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

### పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



**శంషాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త** కార్మిక విద్యాశాఖ మంత్రిగా హోంశాఖ మంత్రిగా ఇంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయని ఆయన కుమారుడు టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియో జకవర్గం ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. ఇంద్రారెడ్డి 70వ జయంతి సందర్బంగా శనివారం శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమా లలువేసి నివాళులర్పించారు. ఇంద్రారెడ్డి తన రాజకీయ చతురతతో ఎంతోమంది కొత్తతరం నాయకు లను సృష్టించారని సామాను ్యలను సైతం నాయకులుగా తీర్చి దిద్దారని ఆయన పేర్కొన్నారు.లీ ప్రాంతా అభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషి చేసి న ఇంద్రారెడ్డి సహాయ సహకారాలతో అనేకమంది రాజకీయ నాయ కులుగా ఎదిగారని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి కనిపిస్తుందని వివరించారు. ఇంద్రారెడ్డి లేనిలోటు తీర్చలేనిదని కార్తీక్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్ర్ ‌మంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ శ్రవణ్‌గౌడ్ శంషా బాద్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్ టిఆర్ఎస్‌పార్టీ నాయ కులు చక్రధర్‌రెడ్డి రాజేందర్ వెంకట్‌రెడ్డి గౌస్ పాష శ్రీశైలం యాదవ్ పాలమా కుల శ్రీనివాస్‌రెడ్డి హనుమంతు ముదిరాజ్ గూడెపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు : ఎంపివో భాస్కర్‌గౌడ్

**కుల్కచర్ల, అక్టోబరు 4, ప్రభాతవార్త** అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎంపివో భాస్కర్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం వికా రాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో అక్రమంగా గృహనిర్మా ణాలు చేపడుతున్న వారికి నోటసులు అందజేశారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ నోటీసులు అందుకున్న వారి నిర్మాణాలు కొనసాగిస్తే వారిపై చటరీ త్యా చర్యలు తీసు కుంటామని అన్నారు. హోటల్స్‌లో నాణ్యమైన పరిశుభ్రమైన భోజనం అందించాలని లేనిచో హోటల్ సీజ్ చేస్తామని తెలిపారు.కారోబార్ వెంకటయ్య బిల్ కలెక్టర్ రమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


నోటీసులు అందజేస్తున్న ఎంపివో భాస్కర్‌గౌడ్

## యోగాతో మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, అక్టోబరు 4, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరి జివితంలో యోగా భాగస్వామ్యం కావాలని, యోగా మన మనస్సునే కాదు, శరీరాన్ని కూడ ఆరోగ్యంగా ఉంచుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ముదిరాజ్ భవన్‌లో తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5వ రాష్ట్ర స్థాయి యోగ పోటీలను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చడం, ఆరోగ్యాన్ని పొందడం, జీవన నాణ్యతను మెరుగుపర్చడం వంటి అనేక ప్రయోజనాల కారణంగా యోగ ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి యోగాపై శ్రద్ద పెరిగేలా కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యా ర్థులు ప్రదర్శించిన యోగా అభ్యసనాలు అదరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ మాజీ చైర్మన విజయ్ కుమార్, తులసీ దాస్,కమార్, అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రావు, కృపాకర్, పాల్గొన్నారు.

## కొనసాగుతున్న డిజిటల్ సర్వే

**చిన్నశంకరంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:** మండల పరిధి కామారం గ్రామంలో పైలట్ సర్వే కింద చేపట్టిన ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వే రెండవ రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు ఇంటింటికి తిరిగి కుటుంబసభ్యుల వివరాలను సేకరించారు. డిజిటల్ సర్వేను పకడ్బందీగా, ఎలాంటి తప్పొప్పులకు తావు లేకుండా చేపడు తున్నట్లు అధికారులు తెలిపారు.

### భారతదేశంలో ఆరోగ్య సేవల్లో విప్లవం

స్మార్ట్ మరియు కనెక్టెడ్ పరికరాల వినియోగం భారతదేశంలో ఆరో గ్య సేవల రంగాన్ని కొత్త దిశగా మార్చుతోంది. ముఖ్యంగా సమయా నికి నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడంలో ఆరోగ్య సేవల నవీనత రంగంలో నిపుణుడు మనీష్ కోఠారి ఇటీవల 5జి ఐఓటి మరియు ఏఐ వంటి సాంకేతికతల ప్రభా వంపై చర్చించారు.

## ఫార్మా బాధితులకు అండగా మహాపాదయాత్ర

### మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**దుద్యాల, అక్టోబరు 4, ప్రభాతవార్త** దుద్యాల మండలంలోని లగచర్ల హకీంపేట్ పోలేపల్లి పులిచెర్లకుంట తండా ఈర్లపల్లి తండా రోటిబండ తండా గ్రామాలలో ఫార్మావిలేజ్‌ను ఏర్పాటు చేయాలనుకున్న రా ష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్య తిరేరిస్తూ రైతులకు సంపూర్ణ రుణమాఫీ జరిపి బ్యాంకుల్లో లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దుద్యాల మండలంలోని పోలేపల్లి శ్రీ రేణుకా ఎల్లమ్మ మాత దేవాలయం నుంచి కొడంగల్‌లో శ్రీవేకటేశ్వర స్వామి దేవాలయం వరకు మహాపాదయాత్ర చేయనున్నట్లు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 6.00 గంటలకు పోలేపల్లి రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం నుంచి ఈ యాత్ర ప్రారంభమై హకీంపేట్ రోటిబం డతాండ లగచర్ల దుద్యాల హస్నాబాద్ పర్సాపూర్ గ్రామాల మీదుగా కొడంగల్ శ్రీవేంకటేశ్వస్వామి సన్నిధానం వరకు ఈయాత్ర కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలపారు. పాదయాత్రలో ఫార్మా బాధిత రైతు లు ఫార్మా బాధిత గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తలు మరియు రైతు సంఘాలు పాల్గొనాలని కోరారు.

## బిటిరోడ్డు, తాగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



**కేశంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త** గ్రామాలు తండాలు అభివృద్ధి చెందాలంటే పరస్పర సహకారాలు అవసరమని అందుకు అందరూ సహకరించాలని ఎమ్మె ల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని బాల్య తండానుంచి నానుతండా వరకు రెండు కోట్ల రూపాయలతో పిఆర్ రోడ్డు బిటి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కొట్టం శశివర్దన్ రెడ్డి వారి తండ్రి మరియు తాతల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసి తాగునీటి శుద్ధి కేంద్రంను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంబించారు. ఈకార్యమంలో కరుణాకర్‌రెడ్డి లాలమోని చంద్రయ్య తండావాసులు ప్రజాప్రతినిధులు పాల్గన్నారు.

## పిరమిడ్ ట్రస్టు సభ్యుడు ప్రేమయ్య మృతి


ప్రేమయ్య మృతదేహాన్నికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్

**కడ్తాల్, అక్టోబరు 4 ప్రభాతవార్త :** మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ ట్రస్టు సభ్యుడు ప్రేమయ్య శుక్రవారం కొత్తకోట వారి స్వగృహంలో హార్ట్ ఎటాక్‌తో మరణించాడు. రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రేమయ్య మృతదే హానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, డైరెక్టర్ సేవ్యనాయక్, భీమన్, నాయకులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత



**పరిగి అక్టోబరు 4,ప్రభాతవార్త :** పరిగి మండలంలోని సుల్తాన్‌పూర్, నారా యణపూర్, లక్ష్మీదేవి పల్లి,రాఘవపూర్,సయ్యద్ మల్కాపూర్ గ్రామాలలో గ్యాస్ సిలిండర్ సబ్సిడి పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పరిగి మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన్న గారి పరిశురాం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. పరశురాం రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ,500కి గ్యాస్ సిలిండర్ అర్హులకు అందజేస్తుందని,త్వరలో కొత్త రేషన్ కార్డులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో కీరం, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,జిల్లా కోశధికారి శశిధర్ రెడ్డి,మండల ఎస్టీ సెల్ నాయకుడు పర్యాయనాయక్,బిసి నాయకు డు చిన్న నరసింహులు,మండల ఉపాధ్యక్షుడు ఆనందం,మండల ఎక్స్ వైస్ ఎంపిపి సత్యనారాయణ,సురేష్ చందర్‌రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో వరిధాన్యం సేకరణ సమావేశం

### మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 4, ప్రభాతవార్త

జిల్లాలో వానాకాలం 2024-2025 సంవత్సరంకు సంబంధించి వరి ధాన్యం సేకరణపై కలెక్టరేట్‌లో సంబంధితులతో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సమీక్షా సమావేశంను నిర్వహించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన సంబంధిత జిల్లా అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యం సేకరణ కేంద్రాల ఇన్‌చార్జిలు, రైస్‌మిల్లుల యజమానులతో వరి ధాన్యం సేకరణ కోసం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వచ్చె జనవరి 2025నుంచి మొదటిసారిగ రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం సన్నబియ్యంను పంపిణీ చేయటానికి నిర్ణయం తీసుకుందని అన్నారు. రైతుల నుంచి 500రూపాయలతో బోనస్‌తో సన్నదాన్యంను కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏఇఓలు ముందస్తుగా తడి,తాలు,దుమ్ము లేకుండ తూర్పారపట్టి ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యంను తీసుకరావటానికి రైతులను చైతన్యం చేయాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చు ధాన్యంను ఎట్టి పరిస్థితిలో మన జిల్లాలో కొనుగోలు కాకుండ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో వరి ధాన్యం సేకరణపై పలు అంశాలపై సంబంధితులతో చర్చించారు. దీనిలో పలువురు సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన లారీ..యువకునికి తీవ్ర గాయాలు

### -గాంధీలో అకాష్ పరిస్థితి విషమం

**ఘట్‌కేసర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** బైక్‌ను లారీ ఢీకొట్టడంతో ఓయు వకునికి తీవ్రగాయాలైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగుకు చెందిన ఉండ్రా అకాష్ (20) తన భావమరిదిని ఘట్‌కేసర్‌లో పల్సర్ బైక్ (టిఎస్30జివై-4320)పై వదిలిపెట్టి ఇంటికి వెళ్తుండగా అవుషాపూర్‌లోని పెట్రోల్ బంక్ వద్దకు రాగానే ప్రమాదానికి గురయ్యాడు. రహదారిపై బైక్‌పై అకాష్ వెళ్తుండగా పక్క రోడ్డుమీదుగా వస్తున్న లారీ (టిఎస్07 యుఎన్-6699) ఏలాంటి సూచన లేకుండా ఒక్కసారిగా ఎడమవైపుకు మళ్లడంతో బైక్ లారీకి మధ్య భాగంలో తగలడంతో అకాష్ తలకు, కుడి చేయి భుజానికి తీవ్ర గాయాలయ్యాయి. అకాష్ స్నేహితులు, స్థానికులు గమనించి అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిం చారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ఈమేరకు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతునా ్నమని సీఐ సైదులు తెలిపారు.

## క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలి : ఎస్ఐ

**చిన్నశంకరంపేట, అక్టోబరు 4,ప్రభాతవార్త:** క్రీడలు, మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని ఎస్ఐ నారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధి కామారం గ్రామంలో పాపయ్యగారి సంగారెడ్డి గారి స్మారకార్థం ఆయన కుమారులు రామ్‌రెడ్డి, రాజిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.



## మంచినీటి నాణ్యత పర్యవేక్షణపై అవగాహన

**తలకొండపల్లి, అక్టోబరు 4, ప్రభాతవార్త** మండల ప్రజాపరిషత్ కార్యాల యం నందు తలకొండపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ మంచినీటి సహాయకులకు నీటి నాణ్యత పర్యవేక్షణ అనే అంశంపై శుక్రవారం అవగా హన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపివో రఘు, ఏఈ (ఆర్‌డబ్ల్యూఎస్) ప్రణీత్, కేతన్ ఏఈ, ట్రైనర్లు రఘుమారెడ్డి సిహెచ్ స్నేహ లత ఎం కవిత మరియు గ్రామ మంచి నీటి సహాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, అక్టోబరు 4, ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియో జకవర్గం తలకొండపల్లి మండల పడకల్ గ్రామంలో అనారోగ్యంతో బాధప డుతూ గోవిందు లక్ష్మయ్య నిన్నరాత్రి మృతి చెందడం జరిగింది.ఈ విష యం పడకల్ బిఆర్ఎస్‌నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారి టబుల్ ట్రస్టు చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పి టిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటంబానికి 3000 రూపాలయల ఆర్ధిక సాయం అందజేశారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్‌రెడ్డి 5000 రూపాయలను అందజేశారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ అ ధ్యక్షుడు గొలుసు శ్రీశైలం జల్లలు రమేష్‌గోవింద్ జంగయ్య మాజీ వార్డు మెం బర్ అత్తెన పాండు లట్టుపల్లి బాబురెడ్డి ఆవుల చెన్నయ్య అరుణ సత్తయ్య గోవిం దు రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్,బిజెపి నాయకులకు లేదు : సిద్ధేశ్వర్

**శంషాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త** గత టిఆర్ఎస్ ప్రభుత్వ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ప్రజాపాలన సాగిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపైన ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్ధరహితమని తెలంగాణ కాంగ్రెస్‌రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ చైర్మన్ రాజమౌళి సిద్దేశ్వర్ అన్నారు. కా ంగ్రెస్ పాలనలో ప్రజలు స్వేచ్ఛగా సంతోషంగా ఉండడటం చూసి కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదర ణను చూసి ఓర్వలేక రాహుల్‌గాంధీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఏ ప్రభుత్వ చేయని విధంగా ఏకకాలంలో రైతురుణమాఫీ చేసిన ఘనత కా ంగ్రెస్ ప్రభుత్వానికే తక్కుతుందని సిద్దేశ్వర్ పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసుకుంటూ దేశంలో నెంబర్1 రాష్ట్రంగా తెలంగాణను తయారు చేయడానికి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.

## ధర్మగిరిలో భక్తిశ్రద్ధలతో కుమారి పూజలు



**శంషాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శంషాబాద్ పట్టణంలోని శ్రీధర్మగిరి క్షే త్రంలో శుక్రవారం కుమారి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిచారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ధరణి మాత ఆధ్వ ర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారిని కుమారి రూపంలో అలంకరించారు. ఈ సందర్భగా చిన్నారి బాలికలతో కలిసి ప్రత్యేకంగా పూజలు నిర్వహిం చారు. స్వాతి శివ సాయి దత్తు దంపతులు కుమారి పూజలో పాల్గొని చిన్నారులకు తీర్థ ప్రసాదా లు అందజేశారు. కుమారి పూజను తిలకించడానికి ప్రజలు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

## పోయిన ఫోన్ తిగిరి బాధితుడికి అప్పగింత

**కేశంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త** కేశంపేట మండల కేంద్రంలోని ఇండి యన్ పెట్రోల్ బంక్ దగ్గర దేవుని పడకల్ గ్రామానికి చెందిన కల్లెపు శివ ఫోను గుర్తు తెలియని వ్యకులు దొంగిలించారు. ఈ విషయాన్ని కల్లెపు శివ పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశారు. సిఆర్ఐ ఆర్ పోర్టల్ ద్వారా కేశంపేట పోలీసు ఎస్సై రాజ్‌కుమార్ ఆద్వర్యంలో పోయిన ఫోన్‌ను తిరిగి శుక్రవారం బాధితుడికి అప్పజెప్పారు.




## గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన శ్రీవిద్యాసరస్వతి అమ్మవారు

**వర్గల్, అక్టోబరు 4 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని శంభుగిరి కొండలపై కొలువుదీరి భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతున్న శ్రీవిద్యా సరస్వతి అమ్మవారి క్షేత్రంలో శరన్నవరాత్రి మహోత్సవం రెండవ రోజు శుక్రవారం అత్యంత వైభవంగా కొనసాగింది. ఉదయం నుండి మొదలుకొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అలంకరణ, పూజలు నిర్వహించగా విద్యా సరస్వతి అమ్మవారు భక్తులకు గాయత్రిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. సికింద్రాబాద్, హైద్రాబాద్ జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలను, మహా ప్రసాదం అందజేశారు.

## దసరా పండుగకు ప్రత్యేక ఆర్టీసి బస్సులు : ఆర్ఎం

**జహీరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** దసరా పర్వదినాన్ని పురస్క రించుకుని ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా రీజినల్ మేనేజర్ ప్రభులత అన్నారు. శుక్రవారం జహీరాబాద్ డిపోను సందర్శించి ఉత్తమ సేవలు అందిస్తున్న కండక్లర్, డ్రైవర్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ సదర్భంగా ఆర్ఎం ప్రభులత మాట్లాడుతూ ఆర్టీసి సిబ్బంది ప్రయాణీకులతో స్నేహ పూర్వకంగా మర్యాద గా మాట్లాడాలని సూచించారు. ఆర్‌టిసి సేవలను ప్రతి ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా డిపోలో బ్యాట్మెంటన్ కోర్టును ఆర్ఎం ప్రారంభించారు. గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. డిపో మేనేజర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి డిపోకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమం లో డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, ఇంజనీర్ తిరుమలేష్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ మొగులయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

### గోల్డ్‌వోచర్స్ కార్పొరేట్ బహుమతిగా ఎంచుకోవాలి

పండుగ సీజన్ సమీపిస్తున్నందున కార్పొరేట్లు తమ ఉద్యోగులు మరి యు వ్యాపార భాగస్వాములతో పండగ సంతోషాన్ని వ్యాప్తి చేయడానికి నిరం తరంగా ఆలోచనాత్మకకమైన విలువైన మరియుసరళమైన విధానాలు కోసం అన్వేషిస్తున్నాయి. ఫైన్ ల్యాబ్స్ భాగస్వామంతో ప్రారంభించబడిన అమేజాన్ గోల్డ్ వోచర్ పరిపూర్ణమైన కార్పొరేట్ గిఫ్టింగ్ పరిష్కారం.

## భవిష్యత్తు బంగారంలా ఉండాలంటే విద్యతోనే సాధ్యం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త** ప్రతి మనిషి భవిష్యత్తులో బంగారంలా ఉండాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఫ్రెషర్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మానవ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే విద్యతోనే సాధ్యమ వుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృధా చేయకుం డా విద్యపై దృష్టి పెట్టి ఉన్నత ఆశయాలతో దృఢ సంకల్పంతో చదివి తల్లిదండ్రులకు పెట్టిపెరిగిన గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తా ండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌యాదయ్య జగదీశ్వర్ రావు పెంటయ్య ముదిరాజ్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి కళాశాల సిబ్బంది దాత రాహుల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**కేశంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామపం చాయతీలోగల ఎస్సీ కాలనీలో కల్వర్టు నిర్మాణం పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్య మవుతుందని అన్నారు. అడిగిన వెంటనే అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిం చినందుకు ఎమ్మెల్యే శంకర్‌కు కొత్తపేట గ్రామానికి చెందిన బ్లాక్ కా ంగ్రెస్ అధ్య క్షుడు పట్లూరు జగదీశ్వర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదయ్య యాదవ్ కేశం పేట తాజా మాజీ జెడ్పిటిసి విశాలశ్రవణ్ రెడ్డి మండల అధ్యక్షు డు గూడ విరేష్ రావులపెంటయ్య ముదిరాజ్‌కు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కా ంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వతోనే అభివృద్ధి సాధ్యం



**కేశంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నారు. శుక్రవారం కేశంపేట మండల పరిదిలోని వేముల నర్వ గ్రామపంచాయతీ బలిజ రాళ్ల తండాకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు 65లక్షల రూపాయల వ్యయంతో నిర్మించేందుకు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేష్ తాజామాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్‌రెడ్డి శ్రీదర్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి సురేష్‌రెడ్డి మల్లేష్ రావులపెంటయ్య ముదిరాజ్ రమేష్ భాస్కర్‌గౌడ్ తుమ్మల గౌపాల్ ఆనంద్ నర్సింలు మల్లయ్య రాఘవేందర్ నర్సింలు జూలపల్లి అనసూయ వినోద్ రవి శ్రీనివాస్ శత్రువు హనుమంతు నాయక్‌కిష్ట య్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మగ్గం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా సంఘాల సభ్యులకు సర్టిఫికెట్ల అందజేత

**గుమ్మడిదల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** వీరారెడ్డిపల్లి ఐకేపీ గ్రామ సమైఖ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి పెం పొందించుటకుగాను 25 మహిళా సంఘాల సభ్యులకు 20 రోజుల పాటు ఉచిత మగ్గం శిక్షణా కార్యక్రమాన్ని నాబార్డ్-వివేకానంద-ఎన్‌జీవో వారి సహకారంతో ఇవ్వడం జరిగింది. శిక్షణా సమయంలో సభ్యుల శిక్షణ కు అవ సరమైన క్లాత్, ఫ్రేమ్, థ్రెడ్స్, నిడిల్స్, మెటీ రియల్స్, ఉచిత భోజన సదు పాయంతో పాటు ఒక్కొక్క సభ్యురాలికి 20 రోజులకు రూ.1,000 స్టైఫండ్ ఇవ్వడం జరిగింది. శిక్షణ తీసుకున్న సభ్యులు ప్రతినెలా కనీసం రూ.10,000 నుండిరూ.15,000 ఆదాయం సంపాదించే విధంగా ప్రణాళిక చేసు కోవాలని చెప్పడం జరిగింది. శుక్రవారం శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు నాబార్డ్ డీడీ ఎం నిఖిల్‌రెడ్డి కోర్సుకి సంబం ధించిన సర్టిఫికెట్స్ అందజేయ డం జరిగింది. అనంతరం గ్రామైఖ్య సంఘ కార్యాలయ ఆవరణలో నాబార్డ్ డీడీఎం నిఖిల్ రెడ్డి మొక్క లను నాటారు. కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ డీసీసీబీ గుమ్మడిదల, శివకుమార్ ఏపీఎం, అలివేలు సీసీ, రేఖా వీవోఏ, షబానా ట్రైనర్, దశరథ్ ఎన్‌జీవో కోఆర్డినేటర్, శిక్షణ తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో నవరాత్రి పూజలు

**మనూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** శరన్నవరాత్రి ఉత్స వాలను మండల కేంద్రమైన మనూ ర్‌తోపాటు మాయికోడ్, దవ్వూర్, రానాపూర్, బోరంచ తదితర గ్రామాల్లో భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకుంటున్నారు. గ్రామాల్లోని ఆలయాల్లో, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న మంటపాల్లో అమ్మవారిని ప్రతిష్టిం చుకుని రోజుకో రూపంలో అమ్మ వారిని అలంకరించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నా రు. ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాలు భక్తితో శోభిల్లుతున్నాయి.

IN THE COURT OF THE HON' BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. NO. 5370 OF 2023
BETWEEN :
M/s. ICICI Bank Limited Having Registered Office at ICICI Towers, Near Chakli Circle, Old Padra Road, Vadodara- 390007 And having its Corporate Office at ICICI Bank Towers, Bandra Kurla Complex, Bandra (East), Mumbai-400051. and amongst others Having its Branch office at H. No. 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairatabad Road, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana- 500004. Rep. by its Authorised Signatory POA Holder Sri. N. Chandrasekhar S/o. Nallathambi, Age: 46 Years Occ : Regional Relationship Manager, R/o Hyderabad. ...Plaintiff
And
MUTHYALA SRIKANTH S/O. MUTHYALA BABU RAO AGE : 43 YEARS; OCC : PRIVATE SERVICE BLOCK NO. A/1, PLOT NO. 305, TS HOUSING BOARD COLONY, THATTI ANNARAM, K. V. RANGAREDDY- 500068 MOBILE NO. 8106924226
Also At :
MUTHYALA SRIKANTH S/O. MUTHYALA BABU RAO, AGE : 43 YEARS; OCC : PRIVATE SERVICE, C/o. ADONIS ELECTRONICS PVT. LTD., MEDIPALLY UPPAL, HYDERABAD-500088, MOBILE NO: 8106924226
Also At :
MUTHYALA SRIKANTH S/O. MUTHYALA BABU RAO, AGE : 43 YEARS; OCC: PRIVATE SERVICE NO. 76-17-4/9, BHAVANIPURAM VIJAYAWADA, KRISHNA ANDHRA PRADESH- 521456 MOBILE NO. 8106924226
...Defendant/s
The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 14-11-2024 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.
By Order of the Honourable Court
Sd/-
N. SUDARSHAN
ADCOVATE
H. No. 8-3-322/4/1403
Flat. No. 1403, MPM SS
Pinnacle Apartment Near
Pillar No. A-1061,
Ameerpet, Hyderbad- 500073

## ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు

**సెర్ప్ సీఈఓ ,జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్**



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త** : ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందించే దిశగా అధికారులు పనిచేయాలని సెర్ప్ సీఈఓ ,జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ తెలిపారు.శుక్రవారం వికారా బాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లిలో డిజిటల్ కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రయను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,అదనపు కలెక్టర్ సుధీర్,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి సెర్ప్ సీఈఓ,జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ....ప్రభుత్వం ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు అందజేయనున్న నేపథ్యంలో మున్సిపల్ వార్డుల్లోకి ,గ్రామాల్లోకి వచ్చే అధికారులకు తమ కుటుంబాల సమచారాన్ని అందజేయాలన్నారు.సర్వే బృందాలు తమ గ్రామాలకు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి తమ సమాచారాన్ని అందజేయాలని ఆమె ప్రజలకు సూచించారు.ప్రస్తుతం ఉమ్మడిగా ఉన్న కుటుంబాలు విడిగా ఉండాలనుకుంటే కుటుంబ యజామానిగా ఉండవలసిన వారితో వేరుగా డిజిటల్ కార్డు పొందేందుకు సమాచారాన్ని సర్వే బృందాలకు తెలియ జేసి నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.సర్వే బృందాలు గ్రామాల్లోకి వెళ్లినప్పుడు కొందరు కుటుంబ సభ్యులు అందుబాటులో లేనట్లయితే డిజిటల్ కార్డు నిమిత్తం ఫోటోను తీసుకునేందుకు సమయం ఇచ్చి వివరాలు సేకరించాలని అధికారులకు సూచించారు.ే క్షత్రస్థాయి పరిశీలనలో డిఆర్డిఓ శ్రీనివాస్,ఇడియం మహమూద్, మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పరిరక్షణకు క్షేత్ర పాలకులే ముఖ్యం



క్షేత్రపాలకుల విగ్రహానికి శంకుస్థాపన చేస్తున్న బక్కని

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 04)** : క్షేత్ర పాలకుడంటే ఆలయానికి రక్షణ కల్పించేవారని అర్థమని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో క్షేత్ర పాలకులైన గరుత్మంతుడు, హనుమంతుడి విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన చేయడంతో పాటు నూతనంగా ఆల య గోపురం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి క్షేత్ర పాల కులుగా గరుత్మంతుడు, రామాలయానికి హనుమంతుడు క్షేత్ర పాల కులుగా ఉంటారని అన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు ముందుగా క్షేత్ర పాలకుల దర్శనం తర్వాతే స్వామి వారిదర్శనం చేసు కోవాలని తెలిపారు. లోక రక్షణ కోసం ప్రతి గ్రామంలో ఈశాన్య దిక్కున ప్రత్యేక ఆలయాన్ని నిర్మించి పూజించాలని ఆగమశాస్త్ర నియ మం చెబు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిశోర్, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, భక్తులు భూపాల్ పాల్గొన్నారు.

## వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ 13 వ వార్డులో దాదాపు 25 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చైర్మన్ బి. కొండల్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని వార్డుల్లో ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కొరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దశల వారిగా అన్ని వార్డుల్లో సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. కమిషనర్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఏఈ. మహిపాల్, నాయకులు సామల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## నందారం-గుండ్ల కుంట డబుల్ రోడ్డుకు మహర్దశ



**కొడంగల్,అక్టోబర్ 4ప్రభాతవార్త** : కొడంగల్ మండల పరిధిలోని నందారం-గుండ్లకుంట డబుల్‌రోడ్డుకు మహర్దశ రానుంది.శుక్రవారం నందారం-గుండ్లకుంట డబుల్ రోడ్డు పనులను మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్‌లు ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షులు తిరుపతిరెడ్డిలు ప్రత్యేక దృష్టి సారించారని, అందులో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు యుద్ద ప్రాతిపదికన కొనసాగుతున్నాయని తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఓ పక్క విద్య,వైద్య రంగాలతో పాటు రోడ్ల అభివృద్ధికి పుష్కలంగా నిధులు మంజూరీ కావడం జరిగిందన్నారు.పెద్దనందిగామ మాజీ సర్పంచ్ సంజీవ్‌రెడ్డి,నాయకులు మాధవరెడ్డి, సత్తిరెడ్డి, ఆరీఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**ఘట్‌కేసర్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతో పోటీపడాలని సైమాక్స్ ఇన్ఫోటైన్‌మెంట్ సీఈఓ గౌరీశంకర్ అన్నారు. చౌదరిగూడ సమీపంలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో శుక్రవారం ఎఆర్/విఆర్‌పై నిర్వహించే హ్యాకథాన్‌ను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళాశాల డైరక్టర్ డాక్టర్ సీవీ.క్రిష్టారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గౌరీశంకర్ మాట్లాడుతూ ఎఆర్/విఆర్ అప్లికేషన్‌లలో ఏఐ కీలకపాత్ర పోషిస్తుందని దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈకామర్స్ మెడికల్, ఎడ్యుకేషన్ తదితర రియల్‌టైమ్ అప్లికేషన్స్‌లలో ఎఆర్/విఆర్ పాత్రను ఆయన తెలియజేశారు. కార్యక్రమ కొనవేనర్ డాక్టర్ జి.జనార్దన్‌రాజు ఏఐ సాంకేతికత, ఎఆర్/విఆర్ దాని ముగింపు అనువర్తనాలపై అంతర్దృష్టులను అందించడం ద్వారా సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో మొత్తం 150 మంది విద్యార్థులు, 24 టీమ్స్‌గా విభజించి హ్యాకథాన్‌లో పాల్గొన్నారని సీఎస్‌ఈ విభాగాధిపతి డాక్టర్ కె.రామేశ్వరయ్య తెలిపారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ రవి బొలిమెర, టీపీఓ కె.శ్రీకాంత్ పాల్గొన్నారు.

# విజయం కోసం సంఘర్షణ తప్పదు

**ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్‌రెడ్డి**



క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 04)** : జీవితమే ఒక సంఘర్షణ అని, నిత్యం ఏదో ఒక రకంగా సమాజంలో సంఘర్షణ పడుతూనే ఉంటామని క్రీడల్లో కూడా యువకులు తమ సత్తా చాటాలని గెలుపు ఒటములను సమానంగా తీసుకోవాలని క్రీడాకారులు లక్ష్యం గురి తప్పకూడదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయి టెన్నిస్, వాలీబాల్, క్రికెట్ పోటీలను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలను స్నేహపూరిత వాతావరణంలో ఆడుకోవాలని, క్రీడల వల్ల ప్రాంతాల మధ్య, వ్యక్తుల మధ్య సానిహిత్యాన్ని పెంచాలే కానీ విభేదాలు వచ్చేలా ఉండ కూడదని అన్నారు. ఒక ప్రాంతం పేరు చరిత్రలో ఉండాలంటే క్రీడలు దోహద పడతాయన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రీడలను ఆడడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అన్నారు. పురాతన కాలం నుండే క్రీడలకు ఒక ప్రాధాన్యముందన్నారు.

**మానవసేవలో తరిస్తున్న నందారం అశోక్ యాదవ్**

మానవసేవే మాధవ సేవ అంటూ తమ పార్టీ యువ నాయకుడు నందారం అశోక్ యాదవ్ ఇతరులకు స్ఫూర్తిగా, సమాజానికి ఒక ఆదర్శవంతంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఇటీవల కాలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా తనను ఎంతగానో ఆకట్టుకున్నాడని అశోక్ యాదవ్‌ను ప్రశంసించారు. రంగంపల్లి గ్రామానికి చెందిన రైతుకు ఒక ఆవును ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడని అభినందించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అశోక్ యాదవ్ వెంటనే ముందుగా స్పందించడం గొప్ప విషయమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, వ్యాపార పరంగా అశోక్ యాదవ్ మరింత అభివృద్ధి సాధించాలని, ఈ టోర్నమెంట్‌ను ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నందుకు పలువురు అశోక్ యాదవ్‌ను అభినందించారు.

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బౌలింగ్ – అంజయ్య యాదవ్ బ్యాటింగ్**

ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లలో ఇరుజట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీకి స్థానిక మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ టాస్ వేశారు. టోర్నమెంట్‌ను ప్రారంభించే క్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బ్యాటింగ్ చేయగా, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి బౌలింగ్ వేశారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ క్రికెట్‌ను ఉద్దేశించి చలోక్తులు విసిరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నేతలు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ బచ్చలి నరసింహులు, మహ్మద్ అజాజ్ (అడ్డు), సుధీర్, మహేష్, శివ, కబీర్, మున్నా, పాల్గొన్నారు.

# వైభవంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

**ఆమనగల్లు, అక్టోబర్04, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో రెండవరోజు అమ్మవారు భక్తు లకు ధనలక్ష్మి రూపంలో దర్శనం ఇచ్చింది. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించి పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త అధ్యక్షతన ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రెండవరోజు వివిధ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. కన్యకపరమేశ్వరి ఆలయంలో భక్తులు బికుమాండ్ల పాండయ్య, బికుమాండ్ల రంగయ్యగుప్త, చంద్రశేఖర్‌గుప్త, నటరాజ్ యాదయ్యగుప్త, బికుమాండ్ల శ్రీనివాస్, కండె లింగయ్య, శ్రీనివాస్, కొట్ర మల్లేశ్, బికుమాండ్ల నర్సింహ్మగుప్త, కండె సుమన్, అర్థం లక్ష్మయ్య ఉన్నారు.

**మార్కేండేయ దేవాలయంలో.....**

పట్టణంలోని గుర్రంగుట్టపై గల మార్కేండేయ దేవాలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ నేతృత్వంలో ఉత్సవాలు కొనసాగుతుండగా శుక్రవారం భక్తిశ్రద్దలతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించి అమ్మవారికి పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంగలి బాలకృష్ణ, ఎంగలి రమేశ్, భీమనపల్లి దుర్గయ్య, దోర్నాల ఈశ్వరయ్య, చెరుకు రవి, మామిడిశెట్టి రవి, అప్పం శ్రీను, బావండ్ల శంకర్, పాలాది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



దేవాలయంలో పూజలు చేస్తున్న మహిళలు



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**డిఎల్‌డిఏ మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి**

**పెద్దేముల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని పెంపొందిస్తాయని డిఎల్‌డిఏ మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిట్టెపు ప్రకాష్‌రెడ్డి మెమోరియల్ టోర్నమెంటు (సీపీఆర్) ను పి.నారాయన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగాపి.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నోపాఠాలు నేర్పిస్తాయని అన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారనిఅన్నారు. సీపీఆర్ టోర్నమెంటులో 30 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వహకులు చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ జితేందర్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, మాజీ సర్పంచ్‌లుఎర్రబాలప్ప, కిషన్‌రావు, ఇందూరు ప్రకాష్, మాజీ యంపిటిసి విద్యాసాగర్, నాయకులు నరేష్‌రెడ్డి, శిబ్లి, డివై నర్సిములు, బంగ్ల రఘు, డివై ప్రసాద్,మాధవరెడ్డి,విఠల్, ఆర్గనైజర్స్ వెంకటేష్, మతిన్, అఖిల్, ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడం అభినందనీయం



**పెద్దేముల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవ చేయడం అభినందనీయమని మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం గాజీపూర్‌లో కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు (ఎల్ఎన్ఆర్) సహకారంతో వికారాబాద్ మహవీర్ జనరల్ ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ధారాసింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ ఆరోగ్య స్థితిగతులపై పరిక్షలు నిర్వహించుకోవాలని, అలాంటి వాతవరణం కల్పించేందుకుఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో తలనొప్పి, బీపీ,షుగర్,తిమ్మిర్లు వంటి వైద్య పరిక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. మాజీ కో ఆప్షన్ సభ్యులు నసీర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, మహవీర్ ఆసుపత్రి డాక్టర్లు సంకీర్తన, సాయిస్మరణ, శ్రీకాంత్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి లాల్‌రెడ్డి, వెంకటేశం, క్రిష్ణ పాల్గొన్నారు.

## అంతర్గతరోడ్ల అభివృద్ధికి నిధులు: చైర్‌పర్సన్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** పట్టణంలోని పలు కాలనీల్లో అంతర్గత రోడ్లను సిమెంట్‌రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయి స్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డులో ఆమె సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. మున్సిపల్ నిధులు రూ.10 లక్షలతో బాలాజీనగర్‌లో చేపడుతున్న సిసి రోడ్డుకు చైర్‌పర్సన్ కొబ్బరికాయలు కొట్టి పనులు మొదలు పెట్టారు. ఈసందర బ్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రోడ్లను 4 నెలలలో పూర్తి చేయించేందు కృషి చేస్తూన్నామన్నారు.పట్టణంలో దెబ్బతిన్న అంతర్గత రోడ్లను సిమెంట్, బీటీ రోడ్లుగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేస్తున్నామని తెలిారు. ఈసందర్భంగా కాలనీనాయకులు ప్రజాప్రతినిధులు, నాయ కులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, కౌన్సిలర్లు బర్ల శశికళ, కుతాడి రవీందర్, మాజీ వారు సభ్యులు కొరుబోతు నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు రంగయ్య, నాయకులు కేశవపట్నం అంజనేయులు, బర్ల రాధాకృష్ణ, శశి ధరణ్, దంతూరి గోపాల్‌గౌడ్, నాగభూషణంచారీ, సార శ్రీనివాస్‌గౌడ్, గొంకంటి రవీందర్, సురేశ , ప్రణయ్‌కుమార్, అబ్బసాని పొనన్నయ్య, రమేశ్, ప్రవీణ్, మల్లేశ్, అమర్, నందు, కంది లింగంతదితరులు.

## ఘనంగా దుర్గామాత ప్రతిష్ట పూజలు



పూజలో పాల్గొన్న పావని జంగయ్య, మహేశ్‌గౌడ్, ముత్యాలుయాదవ్

**ఘట్‌కేసర్,అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో దుర్గామాత విగ్రహ ప్రతిష్టా పూజలు ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, చౌదరిగూడ, మక్తా, వెంకటాద్రిటౌన్‌షిప్, వెంకటాపూర్ తదితర చోట్ల ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో దుర్గామాతను ఏర్పాటు చేశారు. ఘట్‌కేసర్ ఎదులాబాద్ రోడ్డు నాగులమ్మ దేవాలయం వద్ద మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించారు. మండపంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్‌లు విచ్చేసి దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్లు బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్, కొరుబోతు నాగరాజు, వివి. వెంకటనారాయణ, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మేడ్చల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొమ్మిడి శివ ప్రదీప్‌రెడ్డి, కార్యదర్శి మామిండ్ల కార్తీక్‌యాదవ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సాయిచరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కేశవ పట్నం అంజనేయులు,శశిధరణ్, లోకేశ్‌నాయక్, సోమసాని వెంకటేశ్, దంతూరి గోపాల్‌గౌడ్, కె.సత్యనారాయణ, గోదాసురేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

**శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా దేవీ నవరాత్రులు**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 04)** : హిందువుల ప్రధాన పండుగలలో విజయ దశమి ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా ఈ పండగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దుర్గామాత దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం నవరాత్రుల ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పరిశీలించారు. ప్రతి రోజు అమ్మవారికి నైవేద్యం, తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. శరన్నవరాత్రులలో అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో విధంగా అలంకరించి పూజిస్తారని బక్కని అన్నారు. నవరాత్రుల్లో అమ్మవారిని పూజించడం ద్వారా పది జన్మల పాపాలు తొలగిపోతాయని ప్రజలు విశ్వసిస్తారన్నారు. కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిశోర్, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, భక్తులు భూపాల్‌పాల్గొన్నారు.

**చౌడాపూర్‌లో దేవి నవరాత్రి ఉత్సవాలు**

**చౌడపూర్ అక్టోబరు4,ప్రభాతవార్త** : విజయదశమి పండుగను పురస్కరించుకొని దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చౌడపూర్ మండల కేంద్రంలోని శివాలయ ప్రాంగణంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ,తొలి రోజు శైలపుత్రి మాతగా,రెండో రోజు గాయత్రి దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు.

## దుర్గామాతకు ప్రత్యేకం పూజలు

**కొడంగల్/బొంరాస్‌పేట్, అక్టోబర్ 4ప్రభాతవార్త**కొడంగల్ పట్టణంలోని సిటిజన్ క్లబ్ ప్రాంగణంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారికి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు.దసరా దేవి నవరాత్రుల సందర్భంగా సనాతన ధర్మరక్షణ సమితి అద్వర్యంలో ఈనెల12వ తేది వరకు అమ్మవారికి నిత్యంపూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సనాతన ధర్మరక్షణ సమితి అద్య క్షులు కొట్రికె లక్ష్మీనారాయణ తెలిపారు దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనకు మున్సిపల్ చైర్మెన్ ఆర్. జగదీశ్వర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించగా పట్టణవాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు.

**బొంరాస్‌పేట్‌లో...**

బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్లలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొనసాగుతున్న ఉత్సవాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తు భజనలు చేస్తున్నారు.

## వందమందికి ఉచితంగా మందుల పంపిణీ



ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 4,ప్రభాత వార్త:** సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరం ద్వారా వంద మందికి పైగా ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు అన్నారు. పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో శుక్రవారం కొత్తగా సంస్కృతి క్లినిక్‌ను టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు, స్థానిక కౌన్సిలర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ ఎన్. గీతా శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో దాదాపు వంద మందికి పైగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్థానిక కౌన్సిలర్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న నర్సింహులు గౌడ్, నాయకులు మెట్టు నర్సింహారెడ్డి, పల్లె విజయ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో దసరా సందర్భంగా దుస్తుల పంపిణీ



మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 4, ప్రభాత వార్త:** దసరా సందర్భంగా పోచారం మున్సిపల్ పరిధిలోని 360 మంది పారిశుద్ధ్య సిబ్బందికి చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారి తల్లితండ్రుల చేతుల మీదుగా కొత్త దుస్తులు పంపిణీ చేశారు. పోచారం మున్సిపల్ తోపాటుగా ఇటీవల మున్సిపల్‌లో విలీనమైన గ్రామాల పారిశుద్ధ్య సిబ్బందికి సైతం చైర్మన్ తల్లితండ్రులు బోయపల్లి మల్లారెడ్డి, దశలక్ష్మిల చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి యేటా దసరా పండుగకు కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు కమిషనర్ వీరారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, కరుణాకర్, రఘురాం రెడ్డి, పర్మిత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటలపై అవగాహన

**చౌడపూర్ అక్టోబరు4,ప్రభాతవార్త** : చౌడపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి పర్యటించారు.ఆన్‌లైన్ నమోదు అయిన సర్వే నెంబర్ ఆధారంగా పంటలను పరిశీలించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆయిల్ పామ్‌తోటల సాగుపై అవగాహన కల్పించి ,వ్యవ సాయశాఖ సూచనలు పాటించాలన్నారు.పత్తి,కంది,వరి పంటల్లో ఎరువుల వాడకంపై జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్,భావన,వంశిక్రిష్ణ,రైతులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన ఫిట్నెస్ తైక్వాండో విద్యార్థులు

**పరిగి అక్టోబరు4,ప్రభాతవార్త** : వికారాబాద్ తేజ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ఐ అండర్-14,17 బాల,బాలిక తైక్వాండ పోటీల్లో పరిగి పట్టణానికి చెందిన ఫిట్నెస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు.తైక్వాండో మాస్టర్ కలీముద్దీన్ నేతృత్వంలో 12 మంది విద్యార్థులు పాల్గొనగా 10 మంది ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పోటీలకు ఎంపిక అయ్యారు. కలీముద్దీన్ మాట్లాడుతూ...జిల్లా స్థాయిలో పరిగి విద్యార్థులు పదిమంది ఎంపిక కావడం సంతోషకంగా ఉందని,ఆత్మరక్షణ కోరకు బాల,బాలికలు ,కరాటే తైక్వాండో లాంటి విద్యలను నేర్చుకోవాలని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర తైక్వాండో ఉపాధ్యక్షుడు గోపాల కృష్ణ,విద్యార్థులను అభినందించారు.

**ప్రజాప్రతిథుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**యాచారం అక్టోబరు 4,ప్రభాతవార్త** : హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగే రెడ్డి ప్రజాప్రతినిధుల సన్మానం మహోత్సవ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రంగారెడ్డి జిల్లా రెడ్డి జాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు లిక్కి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో లిక్కి శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ..ఆదివారం హైదరాబాదులోని శిల్పకళ వేదిక హైటెక్ సిటిలో నిర్వహించే కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లాలోని ప్రజాప్రతినిధులు అందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.రెడ్డి హక్కుల కోసం సంఘం అభివృద్ధి,సంక్షేమ పథకాల కోసం కృషి చేయాలని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

## సిబ్బందికి నూతన దుస్తులు పంపిణీ

**యాచారం అక్టోబరు4,ప్రభాతవార్త** : యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామపంచాయతీలోని వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్న 33 మంది గ్రామపంచాయతీ సిబ్బందికి విజయదశమి దసరా పండుగ సందర్భంగా యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ వారికి కానుకగా నూతన దుస్తులను పంపిణీ చేశారు.గ్రామానినన ఆదర్శంగా తీర్చిదిద్దడంలో గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు ఎంతో గొప్పవని,వారి సేవలను గుర్తించి దుస్తులు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గుడుకుంట్ల రమేష్ గాలయ్య,మురళి గొల్లపల్లి,భాస్కర్ గొల్లపల్లి,పాండు చెలిమల బాలకృష్ణ, ఎల్లపల్లి రాజు,జకర్త రవి,గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా



**ఆదిభట్ల అక్టోబరు4,ప్రభాతవార్త** : ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డులలో మున్సిపాలిటీ నిధులు 35 లక్షల రూపాయలతో నూతన పనులను మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. మున్సిపాలిటీలోని రెండో వార్డులో 15లక్షల రూపాయలతో సిసి రోడ్డు నాలుగో వార్డులో 9 లక్షల రూపాయలతో సిసి రోడ్డు ,6వ వార్డులో 6 లక్షల రూపాయల సిసి రోడ్డు,11వ వార్డులో 3లక్షల రూపాయలతో వాటర్ పైప్ లైన్ పనులలో ప్రారంభించారు.ఈ వార్డుల వారిగా జరిగే అభివృద్ధి పనులు మున్సిపాలిటీ చైర్మన్,నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో నియోజకవర్గంలో ఆదిభట్ల మున్సిపాలిటీ ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా దానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాల్సిందిగా కోరారు. కౌన్సిలర్లు కుంట్ల మౌనిక ,ఉదయపాల్ రెడ్డి, కృష్ణంరాజు,జంగయ్య,రాములు,వసంత మల్లేష్,వివిధ శాఖల అధికారులు దిగి వెంకన్న,ఏఈ వీరాంజనేయులు, గ్రామస్తులు, కాలనీవాసులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.